# October 2019

## నిత్యం ఆకుకూరలు తినాలి

**జీవకోన(తిరుపతి), న్యూస్‌టుడే:** సంపూర్ణ ఆరోగ్యానికి తృణ ధాన్యాలతో పాటు, ఆకుకూరలను నిత్యం ఆహారంలో తీసుకోవాలని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎ.బి.శ్రీలత సూచించారు. రాస్, ఐసీడీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం రాస్ ప్రధాన కేంద్రంలో పోషకాహార మాసోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో మన పరిసరాల్లో దొరికే ఆకు కూరలలో పలు రకాల పోషకాలు ఉంటాయని తెలిపారు. మునగ, పాలకూర, గోంగూర, మెంతి ఆకు కూరలను తప్పకుండా తీసుకోవాలన్నారు. ఆకు కూరలతో పాటు కూరగాయలు, పండ్లు ఆహారంలో భాగం చేయాలన్నారు. మహిళలు వయసు పెరిగే కొద్దీ కాల్షియం అవసరం ఎంతో ఉంటుందన్నారు. ఎముకల పటిష్టత, రక్తహీనత లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.శ్రీనివాసులు, ఐసీడీఎస్ పర్యవేక్షకులు పి.శైలజాకుమారి, హేమలత, మాధవి, చంద్రకల తదితరులు పాల్గొన్నారు.



పోషకాహారంపై సూచనలు ఇస్తున్న రాస్ కేంద్రం శాస్త్రవేత్త శ్రీలత

01-Oct-19 | Page 06

## నేడు జలశక్తి అభియాన్ కిసాన్‌మేళా

**పెనుమూరు, న్యూస్‌టుడే:** పెనుమూరు మండలం పులికల్లు గ్రామంలో బుధవారం రాస్ కృషి విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో జలశక్తి అభియాన్ కిసాన్ మేళా నిర్వహించనున్నట్లు కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాసులు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు పాఠశాల ఆవరణలో జరిగే కార్యక్రమంలో రైతులకు నీటి భద్రతపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ఇందులో ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, రాస్ ప్రధాన కార్యదర్శి మునిరత్నం తదితరులు పాల్గొంటారని చెప్పారు. రైతులు పాల్గొనాలని కోరారు.

02-Oct-19 | Pg 01

## పూల సాగుపై శిక్షణ

ప్రజాశక్తి-రేణిగుంట టౌన్ : స్థానిక రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో నవంబర్ 1వ తేదీ నుంచి యువ రైతులకు పూల సాగుపై శిక్షణ ఇవ్వనున్నట్లు కేంద్రం శాస్త్రవేత్త సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల రోజుల పాటు నిర్వహించే శిక్షణా తరగతుల్లో పూల సాగులో నూతన ఒరవడి, మెళకువలు, కొత్త వంగడాలు, కోత అనంతరం యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తులు చేసు కోవాల్సిందిగా సూచించారు. 18 సంవత్సరాలనుంచి 40 యేళ్ల లోపు రైతులు మాత్రమే శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. మహిళా రైతులు కూడా శిక్షణలో పాల్గొనవచ్చన్నారు. వివరాలకు సెల్: 9908836684, 7989311451 నంబరును సంప్రదించాలని కోరారు.

సాక్షి చిత్తూరు 10/32

## జల సంరక్షణ ప్రజలందరి బాధ్యత

పెనుమూరు: జల వనరుల సంరక్షణ ప్రజలందరి బాధ్యతని ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి చెప్పారు. బుధవారం మండలంలోని పులికల్లు గ్రామంలో రాస్-కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జలశక్తి అభియాన్ కిషాన్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు జల వనరుల సంరక్షణకు కృషి చేయాలన్నారు. భావితరాలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు జల సంరక్షణ కార్యక్రమాలు విరివిగా చేపట్టాలన్నారు. మాజీ ఎంపీ జ్ఞానేంద్రరెడ్డి మాట్లాడుతూ రైతులు తక్కువ నీటితో పంటలు సాగు చేయాలన్నారు. రాస్-కృషి విజ్ఞాన కేంద్రం డైరెక్టర్ వెంకటరత్నం మాట్లాడుతూ ప్రతి రైతు బోరు బావులు రీచార్జ్ అయ్యేలా చుట్టూ గుంతలు తీసుకోవాలన్నారు. రాస్-కృషి విజ్ఞాన కేంద్రం వారు ముద్రించిన పుస్తకాన్ని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దయాసాగరరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, బాలాజీరెడ్డి, శాస్త్రవేత్తలు సుధాకర్, ఎంపీడీఓ రవికుమార్, ఈవోఆర్డీ శోరేఖ, మండల వ్యవసాయ అధికారి ఢిల్లీ ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి కుసుమ, ఉపాధిహామీ పథకం ఏపీఓ గుణశేఖర్, జేఈ కిశోర్ పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

## KECA in celebration mode

### It increases corpus fund to ₹5 cr. in its golden jubilee year

SPECIAL CORRESPONDENT
TIRUPATI

When Krishnadevaraya Educational and Cultural Association (KECA) was established in 1969 and registered under the Societies Act in 1974, it was meant to be an educational and skill development centre for youth in backward pockets. In its golden jubilee year 2019, the trust has so far provided scholarships worth ₹2.75 crore to support more than 1,600 students.

The Galla family, which has taken a key role in funding the trust, also announced to raise the corpus fund to ₹5 crore so that the benefit reaches a wider section of the public. At the golden jubilee celebrations, noted industrialist and GMR group Chairman Grandhi Mallikarjuna Rao took part as the chief guest and explained how the rural students of high calibre could brave their financial constraints and make a big career with such helping hands. "The singular focus of KECA has yielded magnanimous results through the last five decades," he observed.

Amara Raja group Chairman Ramachandra N. Galla saw the need for developing untrained rural youth into 'industry-ready professionals' through myriad skill development programmes.

Former Minister Galla Arunakumari, Member of Parliament (Guntur) Jayadev Galla and Rajanna Trust member Rama Devi Gourineni felicitated social activist, Rashtriya Seva Samithi secretary and 'Padma Sri' awardee G. Muniratnam for rendering service to mentally challenged children to senior citizens for the last several decades.



Rashtriya Seva Samithi secretary G. Muniratnam being felicitated by Krishnadevaraya Educational and Cultural Association members Ramachandra N. Galla, Galla Arunakumari and Member of Parliament Jayadev Galla at a function in Tirupati.

## పెనుమూరులో సచివాలయాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

**పెనుమూరు, అక్టోబర్ 2 (ప్రభన్యూస్):** పెనుమూరు మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాన్ని బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాంధీజీ జయంతి రోజున గ్రామ సచివాలయాలను ప్రారంభించడం ఎంతో గొప్ప విషయమన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి 150 సంవత్సరాల తరువాత సీఎం జగన్మోహన్ రెడ్డి ద్వారా సార్థకమైందన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ జ్ఞానేంద్ర రెడ్డి, వైసీపీ నేతలు దయాసాగర్ రెడ్డి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెనుమూరులో గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణ స్వామి

## నేడు సమతుల ఎరువులపై అవగాహన

**ప్రజాశక్తి-రేణిగుంట టౌన్**

స్థానిక రాస్ కృషి విజ్ఞాన్ కేంద్రంలో మంగళవారం సమతుల ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు సీనియర్ శాస్త్ర వేత్త శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత కాలంలో రైతులు విచక్షణారహితంగా ఎరువుల వాడకం వల్ల పంటలు, భూములు, మనుషులు ఆరోగ్యం దెబ్బతింటోందన్నారు. వాటి నుంచి బయటపడేందుకు సమతుల ఎరువుల వాడకం ఎంతో అవసరమన్నారు. సమతుల ఎరువుల వాడకం, బిందు సేద్యం, భూసార పరీక్షలు తదితర అంశాలపై ఢిల్లీ నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తారనీ, ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రజాశక్తి చిత్తూరు Tue, 22 October 2019 epaper.prajasakti.com/c

## ...డు ఎరువుల నియోగంపై అవగాహన

...గుంట: వ్యవసాయంలో సమతుల ఎరువుల ...యోగం, భూసార పరీక్షల ప్రాముఖ్యతపై మంగ...రం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహి...స్తున్నట్లు రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీని...సులు తెలి పారు. ప్రస్తుత కాలంలో రైతులు ...టసాగులో ఇష్టారాజ్యంగా ఎ రువులు, పురుగు ...ందుల వాడకం వల్ల నేల స్వభావం దెబ్బతింటుం...న్నారు. ఆ ఆహా రం తినడం వల్ల మనుషులు, పశు... ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోందన్నారు.

సాక్షి Tue, 22 October 2019 https://epaper.sakshi.com/c/4492



## ఘనంగా ఆహార దినోత్సవం

**ఎర్రావారిపాళెం:** మండల కేంద్రమైన ఎర్రావారిపాళెంలో బుధవారం తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీలత ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త శ్రీలత మహిళలకు ఆహారం ప్రాముఖ్యత, ఆహార భద్రతపై అవగాహన కల్పించారు. ఆహార పంటల సాగులో తీసుకోవాల్సి చర్యలను వివరించారు. ఆహార పదార్థాల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో ప్రదీప, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## నీటి సంరక్షణతోనే మానవ మనుగడ

**పెనుమూరు, న్యూస్‌టుడే:** వర్షపునీటిని సంరక్షించుకొన్నప్పుడే మానవ మనుగడ సాధ్యమవుతుందని ఉపముఖ్యమంత్రి కె.నారాయణస్వామి అన్నారు. బుధవారం పులిగుండ్ల పాఠశాల ఆవరణలో తిరుపతి రాస్ కృషి విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జలశక్తి అభియాన్ కిసాన్ మేళా గ్రామ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ అవసరమైన విధానాలను అవలంభించాలన్నారు. ఎన్టీఆర్ జలాశయం నుంచి మిగులునీటి సద్వినియోగానికి చెరువుల అనుసంధానం పనులను పూర్తిచేసేందుకు తనవంతు కృషిచేసి పూర్తి చేస్తానన్నారు. మాజీ ఎంపీ జ్ఞానేంద్రరెడ్డి, రాస్ సంస్థ కార్యనిర్వాహక సంచాలకులు వెంకటరత్నం తదితరులు మాట్లాడారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. ఏపీఎంఐపీ పీడీ విద్యాశంకర్, డ్వామా ఏపీడీ కిరణ్‌కుమార్, ఎంపీడీవో రవికుమార్, ఏపీవో గుణశేఖర్, ఏపీఎం నాగరత్న, వ్యవసాయాధికారి ఢిల్లీప్రసాద్, కేవీకే శాస్త్రవేత్తలు శ్రీనివాసులు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



శాస్త్రవేత్తలు ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకిస్తున్న నారాయణస్వామి



## భూ ఆరోగ్య పరిరక్షణకు సమతుల ఎరువులనే వాడాలి



## ఆహార సమతుల్యతతోనే సంపూర్ణ ఆరోగ్యం



ఆహార సమతుల్యతపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త శ్రీలత

**ఎర్రావారిపాళెం, న్యూస్‌టుడే :** సరైన ఆహార సమతుల్యత పాటిస్తే ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా జీవించవచ్చని తిరుపతిలోని రాస్ కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీలత అన్నారు. బుధవారం ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని మహిళలకు ఆహార సమతుల్యత గురించి, పప్పుదినుసులు, చిరుధాన్యాల వాడకం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. పిల్లలకు ఆహారం అందించడంలో మహిళల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారి ప్రదీప, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## పూలసాగుపై గ్రామీణ యువతకు ఉచిత శిక్షణ

**తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే:** తిరుపతి సమీపంలోని రాస్-కృషి విజ్ఞాన కేంద్రంలో గ్రామీణ యువ రైతులు, యువతకు పూల సాగుపై 30 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాసులు, ఉద్యాన విభాగపు శాస్త్రవేత్త సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణలో భాగంగా వివిధ రకాల పూలసాగులో ఆధునాతన విధానాలు, నూతన వంగడాలు, కోత అనంతరం యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించనున్నట్లు వారు తెలిపారు. కోర్సులో ప్రవేశం పొందిన అభ్యర్థులకు ఉచిత బస, భోజనం సదుపాయం కల్పించనున్నట్లు వివరించారు. అభ్యర్థుల వయసు 18-40 సంవత్సరాల మధ్య ఉండాలని, కనీసం ఐదో తరగతి చదివిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 31వ తేదీ లోపు తమ పేర్లను 99088 36684, 79893 11451 నెంబర్లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని కోరారు.



## ఇన్‌పుట్ డీలర్లకు శిక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాసులు



## సమతుల ఎరువుల వాడకం తప్పనిసరి



సదస్సులో ప్రసంగిస్తున్న ఎంపీఎస్ నాయుడు

## కవికెను సందర్శించిన శ్రీలంక బృందం

ప్రజాశక్తి-రేణిగుంట టౌన్ : శ్రీలంకకు చెందిన శ్రీవిద్యార్థ కళాశాల ఏర్పాటుచేసిన విజ్ఞాన యాత్రలో భాగంగా 38మందితో కూడిన బృందం కరకంబాడి పంచాయతీలోని వనస్థలిలో ఉన్న రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించినట్లు సీనియర్ సైంటిస్ట్ ఎన్ శ్రీనివాసులు తెలిపారు. నాలుగు రోజుల విజ్ఞాన యాత్రలో రాస్ సంస్థ నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను గురించి తెలుసుకున్న వారు గురువారం రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సీనియర్ సైంటిస్ట్ ఎన్ శ్రీనివాసులు మాట్లాడుతూ గత 25 సంత్సరాలుగా కెవికె చిత్తూరు జిల్లాలో రైతులు కోసం నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. శ్రీలంకలో వారు పండించే వివిధ పంటల గురించి అడిగి తెలుసుకొని వాటిలో మంచి దిగుబడులు సాధించడానికి అవలంభించాల్సిన అధునిక వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పద్మజ, ఉద్యాన శాస్త్రవేత్త సుధాకర్, మనోహర్, దివ్య, రామ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి చిత్తూరు Fri, 25 October 2019
epaper.prajasakti.com/c/4503529

## కేవీకేను సందర్శించిన శ్రీలంక బృందం



కేవీకే ప్రదర్శన క్షేత్రంలో శ్రీలంక ప్రతినిధులు

మరిన్ని జోన్ వార్తలు 10 వ పేజీలో

సాక్షి Fri, 25 October 2019



## పంటలకు అనుగుణంగా ఎరువులు వాడాలి



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న శాస్త్రవేత్త శ్రీనివాసులు

రేణిగుంట, అక్టోబరు 25: పంటలకు అనుగుణంగా ఎరువులు సరఫరా చేయాలని రాస్ కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. రేణిగుంట మండలం ఆంజనేయపురం వద్దనున్న రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం రైతులు, డీలర్ల శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ వరిలో డ్రమ్‌సీడర్ పద్ధతి, వరి నాటు యంత్రం, వేరుశనగ, టమోటాలో అధిక దిగుబడి ఇచ్చే రకాలు, నీటిసంరక్షణ పద్ధతుల గురించి వివరించారు. శాస్త్రవేత్త పద్మజ మాట్లాడుతూ మల్బరీ తోటల్లో అధిక దిగుబడుల కోసం చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు, మల్బరీ రకాలు, పట్టుపురుగుల పెంపకం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శ్రీలత, సుధాకర్, దివ్య, డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## రాస్‌ను సందర్శించిన బృందం



కేవీకేను సందర్శిస్తున్న శ్రీలంక ప్రతినిధులు

**కరకంబాడి(రేణిగుంట), న్యూస్‌టుడే:** శ్రీలంకకు చెందిన శ్రీ విద్యార్థ కళాశాల బృందం సభ్యులు విజ్ఞాన యాత్రలో భాగంగా స్థానిక రాస కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. నాలుగు రోజుల విజ్ఞాన యాత్రలో భాగంగా గురువారం ఉదయం 38 మందితో కూడిన ఈ బృందం ఇక్కడికి వచ్చారు. అనంతరం కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు ఇక్కడ పండించే పంటలు, పరిశోధనలు, భూసార పరీక్షలపై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు పద్మజ, సుధాకర్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# ధీరజ్ రకం విత్తనాలతో అధిక దిగుబడులు



వేరుసెనగ విత్తనాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్న రాస్ కేవీకే వ్యవసాయ శాస్త్రవేత్త దివ్య

ఎర్రావారిపాలెం, న్యూస్‌టుడే : ధీరజ్ రకం వేరుసెనగ విత్తనాలతో అధిక దిగుబడులు సాధించవచ్చని రాస్ కేవీకే వ్యవసాయ శాస్త్రవేత్త దివ్య అన్నారు. ఉస్తికాయలపెంట గ్రామంలో గతంలో రాస్ తరఫున ఇచ్చిన విత్తనాలను రైతులు సాగు చేసిన పొలంలో మంగళవారం క్షేత్రపర్యటన చేసి పంటలను పరిశీలించారు. పంట మంచి దిగుబడులు రావడంతో ఈ రకం విత్తనాలను సాగు చేసేందుకు రైతులు ఆసక్తి కనబరచినట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించండి

చంద్రగిరి, న్యూస్



# రాస్ కేవీకేని సందర్శించిన శ్రీలంక బృందం



కేవీకేలో శ్రీలంక అధికారులు

రేణిగుంట, అక్టోబరు 24: రేణిగుంట మండలం ఆంజనేయపురం సమీపంలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని శ్రీలంక అధికారుల బృందం, వ్యవసాయ కళాశాల విద్యార్థులు గురువారం సందర్శించారు. కేవీకే నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. శ్రీలంకలో పండించే వివిధ పంటలు, దిగుబడులు, ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి వారు శాస్త్రవేత్తలకు వివరించారు. రైతుల అభివృద్ధి కోసం రాస్ చేపడుతున్న వివిధ పథకాల గురించి శ్రీలంక అధికారుల బృందానికి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు వివరించారు. అనంతరం శ్రీలంక బృందం విజ్ఞాన కేంద్రంలోని క్షేత్రాలు, ఆయుర్వేద నిలయం, పట్టు పురుగుల పెంపకం యూనిట్‌ను పరిశీలించింది. ఈ కార్యక్రమంలో రాస్ శాస్త్రవేత్తలు పద్మజ, సుధాకర్, మనోహర్, దివ్య, రామకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN Fri, 25 October 2019
https://epaper.andhrajyothy.com/c/45835869

# ఆధునిక పద్ధతుల్లో పంటల సాగుపై దృష్టి సారించాలి

అగరం(నింద్ర), న్యూస్‌టుడే: ఆధునిక పద్ధతుల్లో పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని చిత్తూరు రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ యంవీ.శ్రీకాంత్ అన్నారు. నింద్ర మండల పరిధిలోని అగరం పంచాయతీ పరిధిలోని రైతులకు మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో తెగులు, సుడిదోమ తెగుల నివారణకు తీసుకోవాల్సిన మెలకువలను రైతులకు వివరించారు. రాస్ కేవీకే శాస్త్రవేత్త సుధాకర్ మాట్లాడుతూ రబీ సీజన్‌లో మినప సాగు విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో ఏఈవో రమేష్, రాఘవేంద్ర, ఎంపీఈవో సుధాకర్, రైతులు పాల్గొన్నారు.



రైతు శిక్షణ సమావేశంలో మాట్లాడుతున్న శిక్షణ కేంద్రం ఏడీ యంవీ.శ్రీకాంత్



# పంటల్లో సస్యరక్షణపై అవగాహన



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శాస్త్రవేత్త సుధాకర్

నింద్ర: మండలంలో రైతులు సాగు చేసిన వరి, వేరుశనగ, మినప వంటి పంటలకు సోకే చీడపీడలను నివారించడానికి తగుసూచనలు పాటించాలని తిరుపతి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సుధాకర్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని అగరం పేట గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమర మాట్లాడుతూ రబీలో సాగు చేసిన వరిలో తెల్ల తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. అదే విధంగా మినప సాగు చేయదలిచిన రైతులు ముందుగా విత్తనశుద్ధి చేయడం తప్పనిసరి అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు శ్రీకాంత్, మురళీకృష్ణ, ఎంపీఈఓ సుధ, ఏఈఓ రాఘవేంద్ర, రైతులు పాల్గొన్నారు.

# అధిక దిగుబడినిచ్చే ఎరువులు సూచించాలి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న సీనియర్ శాస్త్రవేత్త డా.ఎస్.శ్రీనివాసులు

రేణిగుంట, న్యూస్‌టుడే: ఐసోఫిడ్ కేంద్రం రైతులకు అధిక దిగుబడినిచ్చే ఎరువులను వినియోగించాల్సిందిగా సూచించాలని సీనియర్ శాస్త్రవేత్త డా. ఎస్.శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో 'ఆత్మ' ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన 40 మంది ఐసోఫిడ్ కేంద్రాల శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వేసే పంటలకు అనుగుణంగా ఎరువుల సూచించి దిగుబడి లాభంగా పురుగుమందుల వాడే విధానాన్ని అధిక ప్రయోజనాలను తెలిపారు. అనంతరం వేరుశెనగ, వరిలో యాంత్రీకరణ పద్ధతులు, మిద్దెతోటలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. దేశవాళీ మొక్కల రకాలు, ఉపయోగాలు, వాటి విధానాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు శ్రీలత, పద్మజ, సుధాకర్, దివ్య, రామకుమార్ పాల్గొన్నారు.



# విత్తనశుద్ధితో తెగుళ్ళ నివారణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

నింద్ర, అక్టోబరు 29: విత్తనశుద్ధితో పంటలో వేల తెగుళ్ళను నివారించవచ్చునని కేవీకే శాస్త్రవేత్త సుధాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని అగరం పంచాయతీ, అగరం పేటలో రబీ పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రబీ కాలంలో పండించే మినపసాగులో విత్తనశుద్ధిలో ఇమిడాక్లోప్రిడ్ 5 గ్రాములు, కార్బెండిజిమ్ 8 గ్రాములు చొప్పున ఒక కేజీ విత్తనానికి పట్టించి విత్తుకున్నట్లయితే ఆకు ముడత, తెగుళ్ళను నివారించుకోవచ్చునని తెలిపారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ చిత్తూరు ఏడీలు శ్రీకాంత్‌రెడ్డి, వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, ఏఈవో రాఘవేంద్ర, ఎంపీఈవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.